News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :55 | ఖమ్మం | ఆదివారం, ఏప్రిల్ 13, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# మాకు ఆస్తుల్లేవ్

## డీవోపీటీకి తెలిపిన స్మితా సబర్వాల్, యోగితా రాణా, జయేష్ రంజన్, సంజయ్ జాజు, స్టీఫెన్ రవీంద్ర, క్రిస్టినా జడ్ చోంగ్తూ

- ఆస్తులు వెల్లడించి వారిలో..
- స్మితా సబర్వాల్, యోగితా రాణా, జయేష్ రంజన్, సంజయ్ జాజు, స్టీఫెన్ రవీంద్ర, క్రిస్టినా జడ్ చోంగ్తూ
- ఇప్పటికీ వివరాలు వెల్లడించని ఆరుగురు
- జనవరి-2025తో ముగిసిన డీవోపీటీ గడువు
- సీఎస్ శాంతికుమారికి జూబ్లీహిల్స్ లో ఇల్లు
- రాష్ట్రంలోని 174 మంది ఐఏఎస్ లు, 128 మంది ఐపీఎస్ లు

### వివరాలు ఇవ్వని ఆరుగురు


తమపై ఉన్న కేసులు, ఆస్తుల వివరాలు ఇవ్వాలన్న డీవోపీటీ ఆదేశాలకు ఆరుగురు ఆఫీసర్లు స్పందిచలేదు. వారిలో ఐఏఎస్ అధికారులు చిట్టెం లక్ష్మి, ఫైజాన్ అహ్మద్, అశ్విన్ తానాజీ తో పాటు ఐపీఎస్ అధికారులుఎం శ్రీనివాసులు, డి ఉదయ్ కుమార్ రెడ్డి, రుత్విక్ సాయి కొట్టె ఉన్నారు.

వివరాలు 2లో..

# సీకే న్యూస్ కథనానికి ప్రభుత్వ అధికారుల స్పందన

హుటాహుటిన నీటి సమస్యను పరిష్కరించిన మిషన్ భగీరథ అధికారులు

వేసవి వెళ్లే వరకు ఇలానే అధికారులు నీటి సమస్య లేకుండా చూడాలని కోరుకున్న మండల ప్రజలు




వేములపల్లి సికే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 12 వేములపల్లి మండల వ్యాప్తంగ గత వారం పది రోజుల నుండి మిషన్ భగీరథ ద్వారా నీరు రాక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతుండడంతో సికే న్యూస్ పత్రిక మండల ప్రతినిధి వెంటనే ప్రజల నీటి సమస్యలు తెలుసుకొని శనివారం మిషన్ భగీరథ బొట్టు రోజు వస్తే ఒట్టు అనే పతాక శీర్షికతో కథనం రాయడంతో స్పందించిన మిషన్ భగీరథ అధికారులు మరియు సిబ్బంది హుటాహుటిన నీరు ప్రవహించేటటువంటి పైపులైన్లలో సమస్యను గుర్తించి సమస్య ఉన్న ప్రాంతాలలో పైపులకు మరమ్మతులు చేసి శనివారం సాయంత్రం వరకు నీటిని విడుదల చేశారు దీనిపై స్థానిక మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సికే న్యూస్ ప్రతినిధికి ధన్యవాదాలు తెలిపారు

# గుండెపోటుతో వనజీవి రామయ్య కన్నుమూత

ఉదయం తుదిశ్వాస విడిచిన పర్యావరణ ప్రేమికుడు



మొక్కల ప్రేమికుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన వయసు 85 సంవత్సరాలు. జీవితమంతా మొక్కలు నాటి పెంచిన ఆయన ఇంటి పేరే వనజీవి అయింది. రామయ్య స్వగ్రామం ఖమ్మం జిల్లాలోని రెడ్డిపల్లి. కోటికిపైగా మొక్కలు నాటిన రామయ్య సరికొత్త రికార్డు సృష్టించారు. 2017లో రామయ్యను భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది.

# తొలుత మూడు మండలాల్లో భూభారతి

- ప్రయోగాత్మకంగా అమలు.. అనంతరం రాష్ట్రమంతా విస్తరణ
- ప్రజల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ
- పోర్టల్‌పై అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- 'ఇందిరమ్మ ఇళ్ల' దందాలు చేస్తే కేసులు నమోదు చేయాలని ఆదేశం

వివరాలు 2లో..



రాష్ట్రంలో భూభారతి పోర్టల్‌ను తొలుత ఎంపిక చేసిన మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. పోర్టల్‌పై అవగాహన కల్పించేందుకు అన్ని మండలాల్లో సదస్సులు నిర్వహించనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా సేవలను విస్తరించనున్నారు. పోర్టల్‌ను ఈ నెల 14న (సోమవారం) ప్రారంభించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం తన నివాసంలో సమీక్ష నిర్వహించి.. అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపైనా ఆయన సమీక్షించారు. భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందుబాటులో ఉండేలా పోర్టల్‌ను రూపొందించామని సీఎం తెలిపారు. భూభారతి ప్రారంభోత్సవం అనంతరం రాష్ట్రంలో మూడు మండలాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి.. కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు పోర్టల్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల సందేహాలను

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

భాగ్యనగరంలో ప్రశాంతంగా సాగిన హనుమాన్ శోభాయాత్ర

- గౌలిగూడ శ్రీరామ ఆలయం నుంచి తాడ్‌బండ్ హనుమానం ఆలయం వరకు శోభాయాత్ర
- 12 కిలోమీటర్ల మేర సాగిన శోభాయాత్ర
- 17 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు



భాగ్యనగరంలో హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగింది. గౌలిగూడ శ్రీరామ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర కోఠి, నారాయణగూడ క్రాస్ రోడ్డు, చిక్కడపల్లి, సికింద్రాబాద్ మీదుగా తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయానికి చేరుకుంది. సుమారు 12 కిలోమీటర్ల మేర సాగిన ఈ శోభాయాత్రలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగర పోలీసులు 17 వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఉంచారు. ఇదిలా ఉండగా, హనుమాన్ శోభాయాత్ర ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో కొనసాగుతుండగా ముస్లిం సోదరులు స్వాగతం పలికారు.

# ఐసీఐసీఐ బ్యాంకు ప్రకటన... రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

- కంచ గచ్చిబౌలి భూములను తనఖా పెట్టినట్లు ప్రభుత్వం చెప్పిందన్న హరీశ్ రావు
- కానీ తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ ప్రకటన విడుదల చేసిందని వెల్లడి
- రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీకి తనఖా పెట్టారా అని నిలదీత

వివరాలు 2లో..



# బీఆర్ఎస్ నేతకు పరువునష్టం దావా నోటీసులు

- గ్రూప్-1 ఫలితాల విషయంలో తప్పుడు ఆరోపణలు చేశారని నోటీసులు
- వారం రోజుల్లో సమాధానం ఇచ్చి, క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- లేదంటే పరువు నష్టం కేసులు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక




బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి టీజీపీఎస్సీ షాక్ ఇచ్చింది. గ్రూప్-1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ పరువు నష్టం దావా నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో ఈ నోటీసులకు సమాధానం ఇచ్చి, క్షమాపణలు చెప్పాలని, లేదంటే పరువు నష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. ఇకపై టీజీపీఎస్సీపై

వివరాలు 2లో..




# ఫ్రూట్ జ్యూస్‌లా టెట్రా ప్యాకెట్లలో మద్యం

- 60, 90, 180 ఎంఎల్ ప్యాకెట్లగా విక్రయించాలని నిర్ణయం
- ఇప్పటికే కర్ణాటకలో అమలు
- తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో విక్రయాలు
- ప్రభుత్వంతో మెక్‌డొవెల్స్ కంపెనీ మంతనాలు

తెలంగాణలో త్వరలో టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రాబోతోంది. ఇప్పటికే కర్ణాటకలో ఈ తరహాలో మద్యం విక్రయిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్ తరహాలో మద్యం ప్యాకెట్లను 60 ఎంఎల్, 90 ఎంఎల్, 180 ఎంఎల్ ప్యాకెట్లను అమ్మేందుకు రెడీ అవుతున్నారు.

వివరాలు 2లో..

# ఈవీఎంలు హ్యాక్ చేయడం చాలా ఈజీ.. నా దగ్గర ఆధారాలున్నాయి

## అమెరికా ఇంటెలిజెన్స్ చీఫ్



ఈవీఎంల పనితీరుపై చాలా కాలంగా అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా 2024 ఎన్నికల తర్వాత ఈవీఎంల పనితీరుపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఈవీఎంలు రీకౌంటింగ్ చేయాలంటూ

వివరాలు 2లో..

# తొలుత మూడు మండలాల్లో భూభారతి

- మొదటి పేజి తరువాయి

నివృత్తి చేయాలన్నారు. అనంతరం రాష్ట్రంలోని అన్ని మండలాల్లోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి సలహాలు, సూచనలను స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

వెబ్‌సైట్‌తోపాటు యాప్‌ను పటిష్ఠంగా నిర్వహించాలన్నారు. అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని, ఇందిరమ్మ కమిటీలు రూపొందించిన జాబితాను మండల అధికారులతో కూడిన బృందం క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు పొంది నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు వారు పొందిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు మంజూరైన ఇంటికి వారి సౌలభ్యం ఆధారంగా విలువలో అదనంగా 50% మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. లబ్ధిదారులకు ఆర్థికపరమైన ఊరట కల్పించేందుకు సిమెంటు, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని సీఎం తెలిపారు. సమీక్షలో మంత్రి పొంగులేటి, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి, రెవెన్యూశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్, సీఎం ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాసులు, భూచట్టాల నిపుణుడు సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఆమోదం లేకుండానే.. 10 బిల్లులకు రైట్ రైట్

చెన్నయ్: తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం విశేషం. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా ఈ చర్యలకు ఉపక్రమించింది. గతంలో శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపగా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని ఆరోపిస్తూ.. 2023లో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని తెలిపింది. రెండోసారి ఆమోదించిన బిల్లుల విషయంలోనూ ఆయన తీరు మార లేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని

స్పష్టంచేసింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని తీర్పు చెప్పింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని మంగళవారం పేర్కొంది. గవర్నర్ 10 బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి పెట్టడం న్యాయ సమ్మతం కాదని తెలిపింది. కేసు విచారించిన జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ ఆర్‌మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం పెండింగులో పెట్టిన పది బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని స్పష్టంచేసింది. దీంతో ఆ పది బిల్లులను చట్టాలుగా నోటిఫై చేసింది స్టాలిన్ సర్కారు.

# మాకు ఆస్తుల్లేవ్.. డీవోపీటీకి తెలిపిన ఐఏఎస్, ఐపీఎస్‌లు.. ఇప్పటికీ వివరాలు వెల్లడించని ఆరుగురు

హైదరాబాద్: తెలంగాణలోని పలువురు అధికారులు తమకు ఆస్తులు లేవని డీవోపీటీ (డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్)కు అఫిడవిట్లు సమర్పించారు. ఇలా ఆస్తుల్లేవని చెప్పిన అధికారుల్లో స్మితా సబర్వాల్, యోగితారాణా, జయేశ్ రంజన్, క్రిస్టినా జడ్ చోంగ్తూ, సంజయ్ జాజూ, స్టీఫెన్ రవీంద్ర ఉన్నారు. తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తనకు హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ ప్రశాసన్ నగర్ లో ఒక ఇల్లు ఉందని తెలిపారు. 126 ప్లాట్ నంబరులో 501.87 ఆ ప్లాట్ విలువ ప్రస్తుతం 75 లక్షలని డీవోపీటీకి తెలిపారు. తన భర్త భాస్కర్ సంజయ్ పేరిట రాజేంద్రనగర్ పీరం చెరువు సర్వేనంబరు 167 వద్ద 1244 గజాల స్థలం ఉందని చూపించారు. దానిని తన తండ్రి ఆయనకు బహుమతిగా ఇచ్చినట్టు పేర్కొన్నారు.

**వారసత్వంగా వచ్చిన ఆస్తులున్నయ్**

సీవీ ఆనంద్, అవినాష్ మహంతి కూడా వారసత్వపు ఆస్తులున్నాయని రికార్డుల్లో సూచించారు.ఐపీఎస్ అధికారి డీజీపీ జితేందర్ తనకు తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా ఆస్తులు వచ్చాయని తెలిపారు.చాలా మంది ఐపీఎస్ అధికారుల ఆస్తులు తల్లిదండ్రుల లేదా వారసత్వంగా వచ్చిన ఆస్తులున్నాయని డీవోపీటీకి వెల్లడించారు. హెచ్ఎండీఏ కమిషనర్ మీజూరి దాన కిషోర్ తన వారసత్వ ఆస్తులను ప్రస్తావించారు. నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట మండలం కుద్రి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ క్షేత్రం, సింగిల్ ఫ్లోర్ ఇల్లు వచ్చాయని తెలిపారు. వీటితో పాటు తన భార్య పేరిట ఉన్న పలు ఆస్తులను ప్రస్తవించారు.

# ఫ్రూట్ జ్యూస్‌లా టెట్రా ప్యాకెట్లలో మద్యం

- మొదటి పేజి తరువాయి

సీసాల్లో దొరుకుతున్న మద్యం కంటే టెట్రా ప్యాకెట్ల ధర తక్కువగా ఉండనుంది. ప్రస్తుతం క్వార్టర్ చీప్ లిక్కర్ ధర రూ. 120గా ఉండగా, టెట్రా ప్యాకెట్లలో అది రూ. 100కే లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి వస్తుంది. కర్ణాటకలో మెక్‌డొవెల్స్ నంబర్ వన్ కంపెనీ 90 శాతం టెట్రా ప్యాకెట్లలోనే మద్యం విక్రయాలు జరుపుతోంది. రాష్ట్రంలోనూ అదే తరహాలో విక్రయానికి ముందుకొచ్చింది. ఇందుకోసం ఆ కంపెనీ ప్రతినిధులు రెండుసార్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కలిసి టెట్రా ప్యాకెట్ల వల్ల ఖర్చు తగ్గడంతోపాటు ప్రభుత్వానికి, వినియోగదారుడు, కంపెనీకి కలిగే ప్రయోజనాలను వివరించారు. టెట్రా ప్యాకెట్లపై ప్రజల్లో స్పందన ఎలా ఉందో తెలుసుకునేందుకు తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ టెట్రా ప్యాకెట్లను విక్రయించాలన్న చర్చ కూడా తెరపైకి వచ్చినట్టు తెలిసింది. కాగా, తెలంగాణలో మొత్తం 2,620 వైన్ షాపులు, 1,117 వరకు బార్లున్నాయి. వీటికి దేశ విదేశాలకు చెందిన 55 కంపెనీల ద్వారా మద్యం సరఫరా అవుతోంది.

# మే 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్



అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలపై స్పష్టత ఇచ్చింది. ఏపీ ఇంటర్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 12వ తేదీ నుంచి మే 20వ తేదీ వరకు రెండు సెషన్లలో జరుగుతాయని ఇంటర్ బోర్డు తెలిపింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు అలాగే.. మధ్యాహ్నం 02:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహిస్తారు.ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కోసం విద్యార్థులు.. పరీక్ష ఫీజును ఈ నెల 15 నుంచి 22 వరకు చెల్లించవచ్చు.. చెల్లించాలి. ఈ క్రమంలో 12 నుంచి 20 వరకు సప్లిమెంటరీ ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఇంటర్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 12వ తేదీ నుంచి మే 20వ తేదీ వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరగనుండగా .. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మే 28 నుంచి జూన్ 1 వరకు జరుగుతాయి.

**రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ కోసం..**

రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ ఫీజు (IPE మార్చి 2025): ఏప్రిల్ 13, 2025 నుంచి ఏప్రిల్ 22, 2025 వరకుగా అధికారులు తెలిపారు.

**నిరాశ చెందొద్దు.. నారా లోకేష్**

పరీక్షా ఫలితాల విడుదల అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశ చెందవద్దని, వచ్చే నెలలో నిర్వహించనున్న సప్లిమెంటరీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ధైర్యంగా ఉండాలని, స్కోర్ చేయడానికి మళ్లీ ప్రిపేర్ అయి మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు.

**ఫస్ట్ క్రిష్ణా, లాస్ట్ అనకాపల్లి**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి.. ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ కింది టీవీ9 తెలుగు వెబ్‌సైట్ లింకు ద్వారా డైరెక్టుగా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. అయితే.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు.. పరీక్షా ఫలితాలను విడుదల చేసిన విద్యా శాఖామంత్రి లోకేష్ .. ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలు గత దశాబ్దంలో అత్యధిక పాస్ శాతంతో వెలువడడం గర్వంగా ఉందన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం 70శాతం మంది ఉత్తీర్ణత.. ఇంటర్ ద్వితీయ సంవత్సరం 83శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో కృష్ణా జిల్లా 93 శాతంతో మొదటి స్థానంలో ఉండగా.. 73 శాతంతో చివరి స్థానంలో అల్లూరి, అనకాపల్లి జిల్లాలు నిలిచాయి..ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల్లో గణనీయమైన వృద్ధి కనిపించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2వ సంవత్సరం పాస్ శాతం 69% కి చేరింది.. ఇది గత 10 ఏళ్లలో అత్యధికం. మొదటి సంవత్సరం పాస్ శాతం 47%గా ఉంది.. ఇది గత దశాబ్దంలో రెండవ అత్యధిక శాతం.ఈ విజయం విద్యార్థులు, జూనియర్ లెక్చరర్లు, ప్రతీ ఒక్కరి కృషికి ఉదాహరణ అని లోకేష్ పేర్కొన్నారు. ఈసారి విజయాన్ని సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందొద్దని.. మరింత కృషి చేసి, మరింత బలంగా తిరిగివచ్చేలా ప్రయత్నించండి.. అని సూచించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు కలగాలని కోరుకుంటున్నాను. మీరు నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ, విజయాలను సాధిస్తూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.. అని లోకేష్ పేర్కొన్నారు.కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 26 జిల్లాల్లో మొత్తం 1535 కేంద్రాల్లో జరిగాయి.. దాదాపు 10,58,892 మంది విద్యార్థులు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు జరిగిన పరీక్షలకు హాజరయ్యాయి.. పరీక్షలు పూర్తైన కేవలం 20 రోజుల్లోనే మూల్యాంకనం ప్రక్రియ పూర్తి చేసిన ఇంటర్ బోర్డు.. గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా సరిగ్గా ఏప్రిల్ 12వ తేదీన ఫలితాలను విడుదల చేసింది.

## ఐసీఐసీఐ బ్యాంకు ప్రకటన... రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

:కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై మరోసారి తీవ్రంగా విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రభుత్వం ఈ భూములను తనఖా పెట్టి రుణం పొందినట్లు చెప్పిందని, అయితే ఐసీఐసీఐ బ్యాంకు మాత్రం తాము తనఖా పెట్టుకోలేదని ప్రకటన విడుదల చేసిందని గుర్తు చేశారు. ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములను ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ వ్యవ హారంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**ఐసీఐసీఐ ప్రకటన ఇదీ**

తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసీ)కి ఎటువంటి తనఖా రుణాన్ని అందించలేదని ఐసీఐసీఐ బ్యాంకు ఒక ప్రక టనను విడుదల చేసింది. బాండ్ల జారీకి సంబంధించి తమ వద్ద ఎలాంటి స్థలాన్ని తనఖా పెట్టలేదని కూడా తెలిపింది. బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీఎస్ఐఐసీకి అకౌంటు బ్యాంకుగా మాత్రమే వ్యవహరించామని పేర్కొంది.

## బీఆర్ఎస్ నేతకు పరువునష్టం దావా నోటీసులు

- మొదటి పేజి తరువాయి

రాకేశ్ రెడ్డి ఎలాంటి ఆరోపణలు చేయవద్దని ఆ నోటీసుల్లో పేర్కొంది. సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టవద్దని కూడా తెలిపింది.

**రాకేశ్ రెడ్డి ఏమన్నారు?**

టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్‌లోని అన్ని పేపర్లను రీవ్యాల్యుయేషన్ చేయాలని ఏప్రిల్ 1వ తేదీన రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణ, వాల్యుయేషన్‌లో తప్పిదాలు జరిగాయని, వాటిని సరిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. గ్రూప్-1లో తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని, 40 శాతం మంది విద్యార్థుల్లో టాప్ 500లో ఒక్కరు కూడా లేరని ఆయన అన్నారు. 45 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తే కేవలం 10, 15 కేంద్రాల్లోని అభ్యర్థులే టాపర్లుగా నిలిచారని, మిగతా కేంద్రాల్లోని వారు ఎందుకు లేరని ప్రశ్నించారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లు దిద్దడానికి 40 రోజుల సమయం తీసుకుంటే, ఇక్కడ 20 వేల పేపర్లను తక్కువ సమయంలో ఎలా దిద్దగలిగారని రాకేశ్ రెడ్డి ప్రశ్నించారు.

## ఈవీఎంలు హ్యాక్ చేయడం చాలా ఈజీ.. నా దగ్గర ఆధారాలున్నాయి

- మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టులో చాలా పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. ఇదిలా ఉండగా అమెరికన్ ఇంటెలిజెన్స్ చీఫ్ తులసి గబ్బార్డ్ ఈవీఎంల పనితీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలు హ్యాక్ చేయడం చాలా ఈజీ అని.. మళ్ళీ బ్యాలట్ పేపర్ నినియోగంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని ఆమె అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పాల్గొన్న తులసి గబ్బార్డ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంల భద్రత లోపాల గురించి ఆధారాలతో సహా వివరించారు తులసి గబ్బర్డ్ .2020 అధ్యక్ష ఎన్నికల సమయంలో అప్పటి సైబర్ సెక్యూరిటీ చీఫ్ క్రిస్ క్రెమ్స్ చర్యలపై దర్యాప్తు జరపాలని ట్రంప్ ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతి రోజే అమెరికన్ ఇంటెలిజెన్స్ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం

గమనార్హం. ఇదిలా ఉండగా.. తులసి గబ్బర్డ్ వ్యాఖ్యలను ఖండించిన భారత ఎలక్షన్ కమిషన్ కీలక వ్యాఖ్యలు చేసింది.. ఇండియాలో వాడుతున్న ఈవీఎంలు ఒక సాధారణ కాలిక్యులేటర్ తరహాలో పనిచేస్తాయని.. వీటిని ఇంటర్నెట్, ఇన్ఫ్రారెడ్‌కు అనుసంధానం చేయడం సులభం కాదని స్పష్టం చేసింది ఈసీ. కాబట్టి.. ఈవీఎంలు హ్యాకింగ్ కు గురికావడం అసాధ్యమని తేల్చి చెప్పింది ఈసీ.

## వైసీపీకి షాక్... నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం

- మొదటి పేజి తరువాయి

మొత్తం 28 మంది కౌన్సిలర్లు ఉండగా... వీరిలో 27 మంది వైసీపీ, ఒక టీడీపీ కౌన్సిలర్ ఉండేవారు. వైసీపీకి చెందిన కౌన్సిలర్లలో 14 మంది జనసేనలో చేరారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమయింది. నిడదవోలు మున్సిపాలిటీ కూడా చేజారి పోవడంతో వైసీపీ శ్రేణులు డీలా పడిపోయాయి.

## ఫిల్మ్ క్లబ్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది

విశాఖపట్నం ఫిల్మ్ క్లబ్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 2015లో విశాఖలో ఫిల్మ్ క్లబ్ ఏర్పాటు చేశామని... 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫిల్మ్ క్లబ్ దారి తప్పిందని తెలిపారు. ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇస్తే అందులో కూడా అవకతవకలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఫిల్మ్ క్లబ్ లో 15 వందల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఫిల్మ్ క్లబ్ కు భూమి కేటాయించి భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని గంటా చెప్పారు. వైజాగ్ కు సినీ పరిశ్రమ రావాలని

అందరూ కోరుకుంటున్నారని తెలిపారు. సినీ పరిశ్రమకు వైజాగ్ ఒక సెంటిమెంట్ ప్రాంతమని చెప్పారు. విశాఖకు రావడానికి సినీ పెద్దలు కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వైజాగ్ ను ఫిల్మ్ హబ్ గా తయారు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు.

## నెల్లూరు జిల్లాలో అమోనియా గ్యాస్ లీక్

- మొదటి పేజి తరువాయి

పరుగులు తీశారు. ఈ ఘటనలో ఊపిరాడక పది మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. అంబులెన్స్ ల సాయంతో వారిని హుటాహుటిన నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతపురం గ్రామంతో పాటు చుట్టుప క్కల గ్రామాలకూ గ్యాస్ వ్యాపించిందని స్థానికులు తెలిపారు. దీంతో భయాందోళనకు గురైన ప్రజలు ముందు జాగ్రత్తగా మాస్కులు ధరించారు.

## హెచ్ సీయూలో ఏనుగులా..?

- మొదటి పేజి తరువాయి

టీజీఐఐసీ అన్ని నిబంధనలూ పాటిస్తూ లావాదేవీలు జరిపిందని చెప్పారు. నాన్ కన్వర్టబుల్ రిడీమెబుల్ డిబెంచర్లను జారీ చేసిందని మంత్రి క్లారిటీ ఇచ్చారు. లోన్ లేనప్పుడు బ్రోకర్ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి, ఫ్యూచర్ సిటీ ముందుకు తీసుకెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులు అడుగడుగునా అడ్డుకుంటున్నారని చెప్పారు. 9 ఏండ్ల క్రితం రాజస్థాన్ లో చనిపోయిన జింక పిల్ల హెచ్ సీయూలో చనిపోయినట్టు ఫోటోలు వైరల్ చేశారని అన్నారు. తాము బాధ్యతా యుతంగా మూసీ ప్రక్షాళన చేపట్టామని, ప్రజలకు మంచి గాలి, నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అభివృద్ధిని ఓర్వలేకనే రకరకాల వివాదాలు సృష్టిస్తూ.. సోషల్ మీడియా, సాంకేతిక పరిజ్ఞానం సృష్టించి ఫేక్ వీడియోలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

# అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ దండ యాత్ర

- కార్యక్రమం లో పాల్గొన్న చేగుంట మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ







ఏప్రిల్ 12, ( సీ కే న్యూస్) చేగుంట :తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్,కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ ఆధ్వర్యంలో, శనివారం నాడు చేగుంట మండలంలోని కిష్టాపూర్, పులిమామిడీ ఇబ్రహింపూర్ గ్రామం వరకు ఇంటింటా జైత్రయాత్ర చేపట్టి బిజెపి పార్టీ ప్రజలను మోసం చేస్తున్న వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేప్పటి ప్రతిజ్ఞా చేశారు. ఈ కార్యక్రమంలో కోఅర్డినేటర్ మల్లారెడ్డి చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు, శ్రీనివాస్, మండల్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, ట్రెజరర్ బల్ రెడ్డి, ఎస్సీ సెల్ స్టాలీన్ నర్సింలు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ గ్రామ అధ్యక్షులు ఇబ్రహింపూర్ స్వామి, కిస్టాపూర్ శ్రవణ్, పులిమామిడి మహంకాళి రమేష్ గ్రామ నారాయణ రెడ్డి,లడ్డు,కృష్ణ, రాములు, స్వామి,సాయి, కరుణాకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 14 ఏప్రిల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి విజయవంతం చేయాలి.

మాల మహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 12,భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు శనివారం జరిగిన మాల మహానాడు మండల కమిటీ సమావేశం. ఈ సమావేశానికి మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ 14 ఏప్రిల్ 2025న సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో అంబేద్కర్ జయంతి వేడుకున్న ఘనంగా నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులందరికీ పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశానికి అందించారు. పాలించే నాయకులు రాజ్యాంగాన్ని తీసివేసే కుట్ర జరుగుతుందని ఇలాంటి కుట్రలను అన్ని వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. ఏప్రిల్ 14 తారీకు దళితుల కి పండగని దళితులను అందరూ ఐక్యంగా ఉండి ఘనమైన నివాళులర్పించా లని ఈ కార్యక్రమాల నుంచి దాసరి శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శనిగిరి చిట్టిబాబు చిన్నగా అర్జున్ దేవరాజు రమేష్ కుమార్ పాపయ్య శ్రీను తాళ్ల రాజు వెంకట్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆర్గానిక్ మేళాను ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

సేంద్రియ ఉత్పత్తులే ఆరోగ్యానికి శ్రేష్టకరం



సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: నగరంలోని కవి రాజ్ నగర్ లో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థాయి మెగా ఆర్గానిక్ మేళాను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి శనివారం ప్రారంభించారు. మార్కెట్ లో ఏర్పాటు చేసిన సేంద్రీయ ఉత్పత్తులతో కూడిన స్టాళ్లను పరిశీలించారు. నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. సేంద్రియ ఆహారమే ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టకరమని అన్నారు. చిట్టి ముత్యాల బియ్యం, అరకు చాయ్ ను తాము చాలా ఏళ్లుగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ స్టాళ్ల నిర్వాహకులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో..: సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మిక్కిలినేని నరేందర్, మంజుల, దీపక్ చౌదరి, టీ ఏ సీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు శ్రీ కళా రెడ్డి దుంపల రవి, ఎయిర్ టెల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య కు నివాళులు అర్పించిన డా. పీటర్ నాయక్ లకావత్



సి కె న్యూస్ ప్రతినిధి:ఇంటిపేరునే వనజీవి గా మార్చుకున్న పద్మశ్రీ దరిపల్లి రామయ్య మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సామాజికవేత, అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ లకావత్.
ఈ నేపథ్యంలో చెట్లనే ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి వనజీవి రామయ్య మరణం ధరితికి తీరని లోటని అన్నారు. కోటికి పైగా మొక్కలు నాటి, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని డా. పీటర్ నాయక్ లకావత్ గుర్తు చేసుకున్నారు. తన మనవరాళ్లకు సైతం మొక్కల పేర్లు పెట్టుకున్న నిజమైన ప్రకృతి ప్రేమికుడు రామయ్య అంటూ ఆయన సంతాప ప్రకటనలో కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పద్మశ్రీ రామయ్యను భావి తరాలు చిరకాలం గుర్తు పెట్టుకునేలా ఆయన చేసిన విశేష కృషికి స్మారకాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

# ఆదర్శనీయుడు కామ్రేడ్ కుంజా బొజ్జి....




- నిరంతర అధ్యయనశీలి కామ్రేడ్ కుంజా బొజ్జి....
- వర్గ పోరాటాలు కొనసాగించడమే కుంజా బొజ్జి కి మనమిచ్చే నివాళి...
- కామ్రేడ్ బొజ్జి స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించాలి.
- కామ్రేడ్ కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభలో వక్తలు ఉద్ఘాటన.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12, ఏజెన్సీ ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ కుంజా బొజ్జి ఆదర్శనీయుడని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు అన్నారు. కామ్రేడ్ కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట (ఎమ్మెల్యే కాలనీలో ) పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ కుంజ బొజ్జి భద్రాచలం నియోజకవర్గం లో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా తన బాధ్యతలను నీతి,నిజాయితీలతో ఆదర్శవంతంగా నిర్వహించారని కొనియాడారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. సిపిఎం అధికారంలో లేకున్నా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించిందని నియోజకవర్గ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేసిందని అన్నారు. ఏజెన్సీ సమస్యల పైన కామ్రేడ్ కుంజా బొజ్జి అసెంబ్లీలోను, బయట పోరాటాలలోను తనదైన శైలిలో ప్రస్తావించే వారని అన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెరగాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కావాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని పార్టీ నిర్వహించే వర్గ పోరాటాలలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. కామ్రేడ్ కుంజా బొజ్జి కార్యకర్తల పట్ల ఎంతో ప్రేమతో మెలిగే వారని అన్నారు. నిరంతర అధ్యయనశీలి కామ్రేడ్ కుంజ బొజ్జి అని అన్నారు. పత్రికలు సాహిత్యం ను చదవాల్సిన ప్రాధాన్యత గురించి నొక్కి చెప్పేవారని అన్నారు. నేడు దేశంలో కులం మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసి రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారని, వారి భావాజాలానికి వ్యతిరేకంగా సాంస్కృతి రంగంలో మన కృషి పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలపై అధ్యయనం చేయడం ద్వారా వాటి పరిష్కారం కోసం పోరాటాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ కుంజ బొజ్జి స్ఫూర్తితో నిరంతరం వర్గ పోరాటాలు కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని ఆయన స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించాలని పిలుపునిచ్చారు.. ముందుగా కామ్రేడ్ కుంజా బుజ్జి గారి స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించగా బొజ్జి గారి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పూలమాల వేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు పూలు వేసి నివాళు లర్పించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా పార్టీ సీనియర్ నాయకులు జీఎస్ శంకర్రావు, బిబిజి తిలక్, ఎం.వి.ప్రసాదరావు,కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి,పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాస్, డి రాఘవయ్య, ఉస్తేలాజ్యోతి, కుంజా శ్రీనివాస్,సంద్ర భూపేంద్ర, డి కనక శ్రీ,చొక్కా మాధవరావు, చాట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు...

# గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

- వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు
- మరణ వార్త.. సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు



సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మంరూరల్: తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని.. కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావితరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు. అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు.. యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు.
ఈ కార్యక్రమంలో..: మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరా రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్, లింగాల రవికుమార్, కార్పొరేటర్ నిరంజన్, సీపీఐ నేత మౌలానా, బోడా వెంకన్న, పాపా నాయక్, మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 'వనజీవి'కి జోహార్లు

టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం



సి కె న్యూస్ ప్రతినిధి: పద్మశ్రీ వనజీవి (దర్పల్లి) రామయ్య మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలో ఆయన భౌతికకాయాన్ని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నేతలు శనివారం సందర్శించారు. లక్షలాది మొక్కలకు జీవం పోసి ప్రాణికోటికి ప్రాణవాయువును అందించిన వనజీవి రామయ్య అనంత వాయువుల్లో కలవటం కలచి వేస్తోందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతలు నివాళులు అర్పించారు. ప్రకృతి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ధన్యజీవి వనజీవి అని పేర్కొన్నారు. 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదాన్ని రామయ్య, జానకమ్మ దంపతులు తమ తలపాగాగా ధరించి పర్యావరణ హితం కోసం పాటుపడిన తీరు పద్మశ్రీని సాధించి పెట్టినా.. ఇలాంటి పురస్కారాలు ఎన్ని ఇచ్చినా తక్కువేనని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్యం చేసింది. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు జక్కంపూడి కృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, యేగినాటి మాధవరావు, షేక్ జానీపాష, యాకేష్, అర్షద్, శరత్, గణేశ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని దగ్ధం చేసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఏప్రిల్ 12:చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాట్లాడుతూ పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా చైర్మెన్ ఎర్రగోని నవీన్ యాదవ్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోయ నవీన్,పోతగాని శివ గౌడ్, డాకోజి అజయ్,చింతకింది భాస్కర్ ముజాహిద్, ఎర్ర శ్రీధర్, బోయ శివ బుడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర సర్కార్.

- ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను హరించివేస్తూ పాలన సాగిస్తున్న బిజెపి.
- దక్షణాది రాష్ట్రాలపై వివక్ష, విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాద పాలకులపట్ల అప్రమత్తంగా ఉండాలి.
- దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బలహీన వర్గాలు, మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలి
- సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రంపై తిరగబడాలి.
- భగత్ సింగ్ వర్ధంతి, డాక్టర్ అంబేద్కర్ జయంతి సాక్షిగా ప్రజాస్వామ్య పరిరక్షణకోసం నినదిద్దాం.
- సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సుజాత నగర్లో భారీ ర్యాలీ.
- మానవహారం నిర్మించి కేంద్రంపై నిరసనగళం విప్పిని సిపిఐ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**సుజాతనగర్/కొత్తగూడెం, భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కార్బర్ల 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటిపైకి తెచ్చిన మన రాజ్యంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనా సాగిస్తోందని, పార్లమెంటులో ఉన్న మందబలంతో ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న కేంద్ర సర్కారుపై ప్రజలు తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుంది సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత నిరసనల పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్ చిత్రపాఠాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శని నిర్వహించిన అనంతరం మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాని డాక్టర్ అంబెద్కర్ అందించాడని అన్నారు. త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. సవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితుకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటగలుపుతున్నారని, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సైతం యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే దుశ్చర్యాలకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలను తిప్పికొట్టి దేశాన్ని బిజెపి నుంచి రక్షించుకోవాలను కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అయన కృషికి రాజకీయాలకు అతీతంగా సహరించాలని, కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎమ్ ధనలక్ష్మి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, నాయకులు ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల రమేష్, టి పాపారావు, గణేష్, గోవిందు, ఉపేందర్, దుర్గ, మల్లేష్, రసూల్, అంకూస్, కొమారి కృష్ణ, మురళి, సాపావట్ రవి, మాన్యా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర వల్లూర్ లో





**ఏప్రిల్ 12 ( సీ కే న్యూస్) చేగుంట :**
మెదక్ జిల్లా నార్సింగి మండలం పరిధిలో వల్లూరు గ్రామంలో శనివారం వల్లూరు వినోద్, కోఆర్డినేటర్ రాజా గౌడ్, ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ నినాదాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా యాత్ర నిర్వహించారు డాక్టర్ అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి సత్కరించారు అనంతరం కోఆర్డినేటర్ రాజిరెడ్డి, మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో పథకాలను అమలు చేసి బీదలను ఐశ్వర్యవంతులుగా చేయాలన్నది ముఖ్య ఉద్దేశం అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల మీద మోపుతున్న భారం నీ ఎండగట్టాలని ప్రజలను కోరారు , మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు వ్యతిరేక నిర్ణయాలను తిప్పికొట్టాలని ప్రజలను కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, గ్రామ అధ్యక్షు చాకలి స్వామి, ఉపాధ్యక్షులు సుధాకర్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ నాయక్, వెంకటేష్, బాబా గౌడ్, అంచనూర్ రాజేష్, మోతిలాల్, రఫిక్, తదితరులు ఉన్నారు

## ఖమ్మం లో జరిగే బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు.

- సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి రామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,** ఈనెల 13వ తేదీన ఖమ్మంలో నిర్వహించే బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుంచి 12 మంది క్రీడాకారులు, 1 క్రీడాకారిణి ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఎంపికైన వారిలో మహంతి వెంకటకృష్ణాజి, గాలి రామ్మోహన్ రావు, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, ఎస్.కె అబ్దుల్ ఫరూక్ , గుగులోతు శోభన్ నాయక్ , డివి శంకర్రావు కోమండ్ల వేణు , సరియం భరత్ కుమార్, వి కాశి కుమార్, కృష్ణమూర్తి, మామిడి భూమిక, ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు గతంలో కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా సత్తా చాటినట్లు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



**ఏప్రిల్ 12 ( సీ కే న్యూస్) చేగుంట** :తేదీ 11. 4. 2025 శుక్రవారం నాడు కత్తెర బాలయ్య వయస్సు 50 సంవత్సరాలు, తండ్రి రాములు నివాసం అచ్చంపేట గ్రామం మాసాయిపేట మండలం తన యొక్క మోటార్ సైకిల్ పై ఇంద్రుపియాల గ్రామానికి వెళు తుండగా మార్గమధ్యలో గల కర్నాల్ పల్లి గ్రామంలో స్పీడ్ బ్రేకర్ వద్ద, బైకు అదుపుతప్పి రోడ్డుపై పడినాడు అతని తలకు గాయాలు కాగా,వేంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వ్యక్తి మరణించినాడు.మృతిని తమ్ముడు, కత్తెర నాగేష్ ఫిర్యాదు మేరకు చేగుంట పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## పాల్వంచలో నూతనంగా నాయుడు ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన నాయుడు ఫ్యామిలీ రెస్టారెంట్ ను శుక్రవారం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. పాల్వంచ పట్టణంలోని నెహ్రూ నగర్ వ్యాపారస్తులు గంట్యాడ బోసు బాబు ఆధ్వర్యంలో ఈ వెజ్ అండ్ నాన్ వెజ్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రెస్టారెంట్ యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు రామలింగం, ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాల్వ దేవదాస్, వై వెంకటేశ్వర రావు, కనగాల నారాయణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, బండి లక్ష్మణ్, ఎన్ పి నాయుడు, మల్లేష్ నాయుడు, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, ఎర్రం శెట్టి మధు, పులి సత్యనారాయణ, మల్లికార్జున్, బండి నాగరాజు, అజిత్, షేక్ బాషా, దప్పు రాము, బండి అంబేద్కర్, షేక్ చాంద్ పాషా , వేణు తదితరులు పాల్గొన్నారులి

## దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ కి అంబేద్కర్ జయంతి ఆహ్వానం.

**అందజేసిన ఉత్సవ కమిటీ కన్వీనర్ మారపాక రమేష్ బృందం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ ఆహ్వాన పత్రికను దళిత జర్నలిస్ట్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ కు అందించిన అంబేద్కర్ ఉత్సవ కమిటీ . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ టౌన్ లో పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 ఉత్సవాలు నిర్వహించుచున్న సందర్భంలో దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ కు అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. ఈ యొక్క కార్యక్రమం లో అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మారపాక రమేష్ దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఆర్థిక ప్రణాళిక శాఖ మంత్రి మల్లు మట్టి విక్రమార్క ముఖ్య అతిథులుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి రహదారులు భవనముల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జ్ మంత్రి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ధనసరి సీతక్క పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి



శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత వస్త్ర శాఖ మంత్రి పాల్గొననున్నారు సభాధ్యక్షులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విద్యా చందన్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వారు పాల్గొంటారు కావున ప్రతి ఒక్కరూ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ వసంతాల జయంతోత్సవముల లో పాల్గొనాలని కోరుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ మారపాక రమేష్ కుమార్ అడ్వకేట్. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుచున్నాము.

## ఆదివాసీలను బెదిరిద్దామనుకుంటే ఖబడ్దార్...

**పూనెం ప్రదీప్ కుమార్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అన్నదమ్ముల నివసిస్తున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కొంతమంది గిరిజనేతర వ్యక్తులు, మైదాన ప్రాంత గిరిజన ప్రజలతో కలిసి గొడవలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అటువంటి గిరిజనేతర వ్యక్తులకు తగు విధంగా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మానవత వాది పూనెం ప్రదీప్ కుమార్ హెచ్చరించారు. ఆదివాసి బిడ్డలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుతూ ఉంటే ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణ పెత్తందారులు తమ ఇష్టానుసారంగా మైదాన ప్రాంత గిరిజన ప్రజలను రెచ్చగొడుతూ వారిని దాడులకు ప్రోత్సహిస్తూ ఉండడం సబబు కాదని, అటువంటి వారిపట్ల ఆదివాసి సమాజం జాగ్రత్తగా మెసులుకొని వారికి తగు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణంలో ప్రతి పనిలో గిరిజనేత వ్యక్తులు పెత్తందారులుగా మారి ఆదివాసి ప్రజలపై పెత్తనం చలాయిస్తున్నారని అటువంటి వారిపై చట్టపరంగా పోరాడేందుకు సిద్ధమ అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఆశీలు విషయంలో కొంతమంది గిరిజనేతర వ్యక్తులు కుట్రపూరితమైన పన్నాగం పన్నుతూ, ఆదివాసీలపై దాడులు చేసేందుకు పథకాలు రచిస్తున్నారని అటువంటి వారిని గమనిస్తున్నామని, ఆదివాసి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరితే వీరి బ్రతుకులు ఏమైతాపో ఆలోచించుకోవాలని ఆయన అన్నారు. చట్ట విరుద్ధంగా కొంతమంది గిరిజనేతర వ్యక్తులు వందలాది బహులు అంతస్తులు నిర్మాణాలు నిర్మిస్తూ ప్రజల ప్రాణాలు తీసుకుంటున్న మిన్నకుండా ఉండి చూస్తున్నందుకా ఆదివాసీ సమాజంపై దాడులు చేసేదని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నాయకులు కార్యకర్తలతో కార్యాచరణ రూపొందించి అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవనం సాగించే ఆదివాసి గిరిజనేతర ప్రజల పట్ల చిచ్చు పెడుతున్న కొంతమంది గిరిజనేతర వ్యక్తులపై పోరాటం సాగించేందుకు కార్యచరణ రూపొందిస్తామని, చట్ట విరుద్ధంగా నిర్మించిన ప్రతి అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అగ్రవర్ణ పెత్తనం చెలాయిస్తూ అహంకారపూరితంగా ప్రవర్తించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వలిగొండ పోలీస్ స్టేషన్ ని మోడల్ స్టేషన్ గా తీర్చిదిద్దుతా.

**స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**
**ఎస్ ఐ యుగేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువాతో ఘన సన్మానం.**

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానికుల కోరిక మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్ ను మరియు క్వార్టర్స్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పోలీస్ స్టేషన్ ను మోడల్ స్టేషన్ గా తీర్చి దిద్దాలని కోరగా కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేని ఎస్ఐ యుగేందర్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించినారు



# కొత్తగూడెం ఏరియాలోని వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన.

### ప్రారంభోత్సవం చేసిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**శనివారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం దత్తత గ్రామమైన పెనగడప గ్రామంను సందర్శించిన సందర్భంలో ఆదేశించిన విధంగా రెవెన్యూ బడ్జెట్ నుండి 90 వేల వ్యయంతో అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడి పాఠశాల నందు గ్రంథాలయ నిర్మాణాన్ని మరియు 2.2 లక్షల వ్యయంతో పెనగడప గ్రామంలోని అంగన్వాడి పాఠశాల నందు ఏర్పాటు చేసిన గ్రంధాలయమును ప్రారంభించారు.

అనంతరం రామవరం లోని అంబేద్కర్ పార్క్ నందు 3.5 లక్షల వ్యయంతో నిర్మించిన వాకింగ్ ట్రాక్, టాయిలెట్స్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు అంబేద్కర్ పార్క్ ను ఆధునికరించి వాకింగ్ ట్రాక్ మరియు టాయిలెట్స్ నిర్మాణం ద్వారా అక్కడికి వాకింగ్ కి వస్తున్న వారికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అలాగే ఈ ఆధునికరణ పనులకు సానుకూలంగా స్పందించి పనులను త్వరితగతిన పూర్తి చేయించిన జిఎం గారికి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం రామవరం లోని గణేష్ చౌరస్తా లోని పార్క్ కు 12 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ మరియు టాయిలెట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం వారి పర్యటన లో ఆదేశించిన ప్రకారం గ్రంథాలయ ఏర్పాట్లను చేయాలని తెలిపిన ప్రకారం ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ కు తెలిపిన వెంటనే వారు వారి బృందంతో త్వరిగతిన పనులను



పూర్తి చేసినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ గ్రంథాలయాలను పెనగడప గ్రామంలోని నిరుద్యోగ యువత వినియోగించు కోవాలని అలాగే చిన్నారులకు వినోదాత్మక పాఠ్య పుస్తకాలను ఏర్పాటు చేస్తామన్నారు అలాగే అంగన్వాడి లోని చిన్నారులకు కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నామన్న వారి విజ్ఞప్తికి మా వంతు సహాయంగా 20 కుర్చీలను వితరణ చేస్తున్నామని తెలియజేశారు. రామవరం లోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అక్కడ నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉన్న అంబేద్కర్ పార్క్, గణేష్ చౌరస్తాలోని పార్క్ లను ఆధునికరణ కొరకు కార్మిక ప్రతినిధులు మరియు రాజకీయ ప్రతినిధుల ద్వారా అనేక పర్యాయాలు వారి విజ్ఞప్తులను తెలియజేస్తూ దరఖాస్తులను ఇచ్చినారు ఇట్టి దరఖాస్తులను ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ ఆధునికరణ పనులను చేపట్టడం జరిగిందని ఈ పార్కులను వీక్షకులు అందరూ వినియోగించు కొని వారి యొక్క ఆరోగ్యాలను మెరుగు పరుచుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ ఓ టి జి ఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, సివిల్ అధికారులు అచ్యుత రామయ్య, రాజారాం, యూనియన్ ప్రతినిధులు ఆకునూరి కనకరాజు, రాజశేఖర్ ఫిట్ సెక్రటరీ సిహెచ్ సాగర్, ఇతర ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# గొర్రెల పెంపకదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.

- ఈ అవకాశం గొర్రెల పెంపకదారులు వినియోగించుకోవాలి.
- జిల్లా నాయకులు దేశబోయిన సూర్యనారాయణ డేగల పాండర్ యాదవ్.

**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి ఏప్రిల్ 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. దేశబోయిన సూర్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నాలుగో ఆవిర్భావం మహాసభ ను విజయవంతం చేయాలని.










గొర్రెల పెంపకదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం యాదగిరిగుట్టలో లక్కీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం 11 గంటలకు సమావేశం సదస్సు నిర్వహించబడును అని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పై అధికారులు జిల్లా నాయకులు జిల్లా అధికారులు వచ్చి గొర్రెల పెంపకదారుల సంక్షేమ సంఘానికి కావాల్సిన వాటి గురించి తెంపకదారులకు అవగాహన శిక్షణ కార్యక్రమం ఉంటుందని శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల పెంపకం మేకల పెంపకం ఎలా చేయాలి,అని కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం అవేర్నెస్ ప్రోగ్రామ్ జిల్లా అధికారులు వివరిస్తారని, ఈ అవకాశం వలిగొండ మండల ప్రజలు గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలని మీడియా ద్వారా కోరుతూ మాట్లాడినారు.

# పాల్వంచలో 50 లక్షలు విలువగల గంజాయి పట్టివేత.

### ఒరిస్సా లోని మల్కానగిరి నుండి మహారాష్ట్ర పూణేకు తరలిస్తున్న గంజాయి పట్టివేత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**ఒరిస్సా లోని మల్కానగిరి నుండి మహారాష్ట్ర పూణేకు తరలిస్తున్న గంజాయి పట్టివేత. వివరాల్లోకి వెళితే గ్రామం పింపల్ గాం, తాలూకా ధౌండ్, జిల్లా పూణే, మహారాష్ట్ర కు చెందిన సాగర్ హరిదాస్ దోబ్లే, నీలేష్, కిషోర్ లు ముఠాగా ఏర్పడి తక్కువ రేటుకు గంజాయిని ఒరిస్సా లోని మల్కానగిరిలో కొనుగోలు చేసి కారులో అమర్చి ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ మీదుగా భద్రాచలం పాల్వంచ మీదుగా పూణేకు గుట్టు చప్పుడు కాకుండా తరలించి అధిక సొమ్ము చేసుకోవాలని ఆశతో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం పోలీసులకు పట్టుబడినారు. వీరి వద్ద మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి 51.27 కేజీలు దాని విలువ రూ" 28,80,000/-, సీజ్ చేసిన అన్ని వస్తువుల విలువ సుమారు 50 లక్షలు ఉంటుందని ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుంకరి రమేష్ తెలిపారు. పక్క సమాచారం మేరకు పాల్వంచ లో వాహన తనిఖీల ను అసిస్టెంట్ కమిషనర్ గణేష్ ఆదేశాల మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుంకరి రమేష్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకటేష్, విజయ్ కుమార్, ఉపేందర్ లు నిర్వహించి అంతరాష్ట్ర గంజాయి ముఠాను పట్టుకున్నారు. వీరిని కోర్టులో హాజరు పరచటం కోసం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ సీఐ ప్రసాద్ కి అప్పగించారు. అంతర్రాష్ట్ర గంజాయి ముఠాని పట్టుకున్న సిబ్బంది సీఐ రమేష్ ను మరియు సిబ్బందినీ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ తెలంగాణ వి బి కమలహాసన్ రెడ్డి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసి జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, ఏ ఈ ఎస్ తిరుపతి అభినందించారు.

# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జైత్రయాత్ర

### కోఆర్డినేటర్ మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్



**ఏప్రిల్ 12, (సీ కే న్యూస్) చేగుంట:**రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్,కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని కిష్టాపూర్, పులిమామిడీ ఇబ్రహింపూర్ గ్రామం వరకు ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేప్పటి ప్రతిజ్ఞా చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు, శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, ట్రెజరర్ బల్ రెడ్డి, ఎస్సీ సెల్ స్టాలీన్ నర్సింలు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ గ్రామ అధ్యక్షులు ఇబ్రహింపూర్ స్వామి, కిస్టాపూర్ శ్రవణ్, పూలిమామిడి మహంకాళి రమేష్ గ్రామ నారాయణ రెడ్డి,లడ్డు,కృష్ణ, రాములు, స్వామి,సాయి, కరుణాకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా నిషేదిత గంజాయిని పట్టుకున్న జిల్లా పోలీసులు...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేషగిరినగర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో యూపీ 82 ఏ టి 9894 అను నంబరు గల లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 727.360 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. సుమారుగా 3,63,68,000/- రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకోవడమైనది. లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. శివమ్ గుప్తా, 40 %ఎతీం%, రియల్ ఎస్టేట్ వ్యాపారి, నివాసం. జగదీష్పుర, బోదలా పిఎస్ , ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ అను వ్యక్తి శనివారం పట్టుబడిన లారీ డ్రైవర్ భూరి సింగ్ తండ్రి. డాక్ సింగ్, 38 సం" , నాగుల బుద్ధ గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ మరియు రవి కుమార్, 5/0.కమల్ సింగ్, 33 సం" , భోగిపురం గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ అను ఇద్దరు వ్యక్తులకు 08.04.2025 నాడు నగదును ఇచ్చి అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా, చింతూరు మండలంలోని తులసిపాక గ్రామ అటవీ ప్రాంతంలో నిషేదిత గంజాయిని లోడ్ చేసుకొని రావాల్సిందిగా చెప్పి పంపినాడు. 10.04.2025 తేదీన వీరిరువురు తులసిపాక చేరుకుని అక్కడ ఏడుగురి వద్ద నుండి 727.360 కేజీల గంజాయిని లారీ క్యాబిన్ కు మరియు ట్రక్ నకు మధ్య భాగంలో ఎవరికీ కనపడకుండా ఒక చాంబర్ లాగా తయారు చేసి అందులో అమర్చుకుని తిరిగి భద్రాచలం, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఆగ్రాకు నిషేధిత గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఈ రోజు కొత్తగూడెం వన్టౌన్ మరియు సిసిఎస్ పోలీసులు వీరిని పట్టుకున్నారు.

ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన లారీను మరియు మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగినది.

పట్టుబడిన ఇద్దరు వ్యక్తుల వివరాలు

1). భూరి సింగ్ తండ్రి .డాక్ సింగ్, 38 సం", నాగుల బుద్ధ గ్రామం, మల్ పురా పి.ఎస్, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్. 2).రవి కుమార్, తండ్రి. కమల్ సింగ్, 33 సం, భోగిపురం గ్రామం, షాగంగా పిఎస్, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్,

కొనుగోలు చేసిన వ్యక్తి

3). శివమ్ గుప్తా, నివాసం: జగదీష్పుర, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్.

అమ్మిన వ్యక్తుల వివరాలు

4).కొర్రా సీతా రాములు, 5) వంతాల విశ్వనాద్, 6). వంతాల బాబూరావు, 7). కిలో చిన్నారావు, 8). కిలో పాయి బాబు, 9). కిలో శంకర్ రావు, -10). భద్రి

శనివారం పట్టుబడిన ఇద్దరూ వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టు నకు తరలించారు నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాక చక్యంగా పట్టుకున్న కొత్తగూడెం 1టౌన్ సిఐ కరుణాకర్, ఎస్సై విజయ, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు మరియు సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# వనజీవి రామయ్య మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు



### వనజీవి రామాయ్య కు ఘన నివాళులు అర్పించిన పర్యావరణ ప్రేమికులు

**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**

ఆత్మకూర్ (యం) మండల కేంద్రం లో ఈరోజు ఖమ్మం లో మరణించిన ప్రకృతి ప్రేమికులు పద్మశ్రీ వనజీవి రామయ్య చిత్ర పటానికి పర్యావరణ ప్రేమికులు ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తన జీవితం లో కోటికి పైగా మొక్కలు నాటి పచ్చదనానికి నిలువెత్తు రూపం అయినా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మరణం బాధాకరం అని భవిష్యత్ తరాలు బాగుండాలనే తపన, తాపత్రయం%ొ% పల్లెలు, పట్టణాలు, రహదారులు పచ్చదనంతో నిత్యం నిండుగా కనిపించాలని వయసుతో నిమిత్తం లేకుండా కోటికి పైగా మొక్కలు నాటిన వనజీవి రామయ్య గారి మరణం పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో పర్యావరణ ప్రకృతి ప్రేమికులు నల్ల చంద్ర స్వామి మాదిగ, కానుగంటి శ్రీశైలం, ఎలిమినేటి నగేష్, కౌకుంట్ల మధు సూదన్ రెడ్డి, పైళ్ల పద్మా రెడ్డి, శ్రీధర్, కసరాబోయిన సత్తయ్య, బత్తిని నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు పొందిన ఎన్జీవో శ్రీనివాస్ కు సన్మానం..



**తల్లాడ ఏప్రిల్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

మారత్తమ్మ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన ట్రస్టు నిర్వాహకులు, ఎన్జీవో ఇస్నపల్లి శ్రీనివాస్ ను శనివారం తల్లాడలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తల్లాడ జర్నలిస్టులు ఆయనను శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. జర్నలిస్టుగా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూనే.. సేవా ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివశంకర్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఏప్రిల్ 12**

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివశంకర్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరి 21న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి లేఖ ఇచ్చామని గుర్తు చేశారు. యూపీఎఫ్ నాయకులు ఎమ్మెల్సీ కవితతో కలిసి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పలు రౌండ్ టేబుల్ సమావేశాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం ఇప్పటి వరకు విగ్రహ ఏర్పాటుపై స్పందించలేదన్నారు. హైదరాబాద్ లో జ్యోతిరావు పూలే విగ్రహం పెట్టడంతో పాటు రెండెకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,అదే సమయంలో అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ స్థాయిలో పూలే విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేసి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పటి వరకు ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.బీసీల్లో జాజుల శ్రీనివాస్ గౌడ్ లాంటి కొందరు నాయకులు కోవర్టుల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరుతూ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ కవిత చిత్తశుద్ధితో పోరాడుతుంటే అలాంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వ్యక్తిగత ఆరోపణలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో మాత్రమే 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఆలోచనలో ప్రభుత్వం ఉంటే విద్య, ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని కవిత డిమాండ్ చేశారని గుర్తు చేశారు. బీసీ సంఘాలను ఆమె ఐక్యం చేసి సర్కారుపై ఒత్తిడి పెంచడంతోనే విద్య, ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్ల పెంపునకు ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి పాస్ చేసిందన్నారు. బీసీల హక్కుల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఎమ్మెల్సీ కవిత పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. బీసీల కోసం ఏ నాయకుడు మాట్లాడినా వారిని గౌరవించుకుందామే తప్ప అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం మంచిది కాదన్నారు. ఇకనైనా జాజుల శ్రీనివాస్ గౌడ్ బుద్ధి మార్చుకొని బీసీల కోసం పని చేయాలని సూచించారు. పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చర్చ మొదలు పెట్టింది, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది ఎమ్మెల్సీ కవిత అని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రభుత్వం రెండెకరాల స్థలంలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం కూడా కవిత విజయమేనని స్పష్టం చేశారు.

## ముగ్గురు అనుమానిత వ్యక్తులని అదుపులోకి తీసుకున్న బూర్గంపాడు ఎస్ఐ.

- ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు.
- సారపాక లో పెట్రోలింగ్ నిర్వహించిన ఎస్ఐ రాజేష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సారపాక లో పెట్రోలింగ్ నిర్వహించారు ఎస్ఐ రాజేష్ శనివారం బుర్గంపహాడ్ ఎస్ ఐ రాజేష్ తన స్టేషన్ సిబ్బందితో కలిసి సారపాక సెంటర్ వద్ద పెట్రోలింగ్ చేయుచుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానా స్పదంగా కనబడగా వారిని పట్టుకొని విచారించగా వారి పేర్లు 1) దొనకొండ సురేష్ బాబు (చంటి ) తండ్రి యేసు, 38 సంవత్సరములు రజక నివాసం మారుతీ నగర్ పాల్వంచ 2) షేక్ రహీం నివాసం భద్రాచలం, 3) ఉర్ల శ్రీనివాస్ రావు అని తెలిపి వారి వద్ద రైస్ పుల్లింగ్ మిషన్ ఉన్నదని వేరే వ్యక్తులను నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని మోసం చేస్తూ ఉంటామని అదే విదంగా చర్ల మండలం కు చెందినా కొమరం రాజ బాబు తండ్రి రామ మూర్తి నివాసం: బతినపల్లి గ్రామం అనునతని కి కూడా రైస్ పుల్లింగ్ మిషన్ ఉన్నదని నమ్మించి అతని వద్ద నుండి లక్ష రూపాయలు తీసుకొని అతను రైస్ పుల్లింగ్ మిషన్ ఇవ్వమని అడుగుతుండగా మరల లక్ష రూపాయలు తీసుకొని బుర్గంపహాడ్ మండలం మణుగూరు ఎక్స్ రోడ్ వద్దకు శనివారం నాలుగున్నర గంటల సమయంలో రమ్మనగా అతను వచ్చిన తర్వాత అతనిని కొట్టి అతని చేతులో ఉన్న లక్ష రూపాయలు బలవంతగా గుంజుకొని బ్రీజా కారులో మేము మరియు జంగారెడ్డి గూడెం కు చెందిన నారాయణ తో కలసి వెల్లిపోయామని భద్రాచలం లో ఇంకా ఎవరైనా అమాయక వ్యక్తులకు రైస్ పుల్లింగ్ మిషన్ గురించి చెప్పి వారిని నమ్మించి, డబ్బులు తీసుకుందామనే ఉద్దేశంతో భద్రాచలం వెళ్ళుచుండగా సారపాక సెంటర్ వద్దకు రాగ మమ్మల్ని పోలీస్ వారు పట్టుకున్నారు.

ముద్దాయిల వివరాలు 1) దొనకొండ సురేష్ బాబు ( చంటి), తండ్రి: యేసు (ఆలస్యం), 38 సంవత్సరాలు, చాకలి, ఆటో డ్రైవర్, నివాసం మారుతీ నగర్, సీతారాం పట్నం, పాల్వంచ మరియు

ఇప్పుడు పాల్వొంచ తెలంగాణ నగర్ లో. 2) షేక్ అబ్దుల్ రవూఫ్ ( రహీం), తండ్రి అబ్దుల్ షకూర్, 46 సంవత్సరాలు, ముస్లిం, ఎలక్ట్రికల్ వర్క్, నివాసం .9-2-30, కొత్తపేట, భద్రాచలం. 3) ఊర్ల శ్రీనివాసరావు, తండ్రి తిరుపణ్యం, 56 సంవత్సరాలు, మాల దాసరి, టైలరింగ్, .8-161/ఏ, విజయ కాలనీ, చర్ల మండలం.

పరారీలో వున్న వ్యక్తి వివరాలు : 4 నారాయణ, నివాసం: జంగారెడ్డిగూడెం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. వీరివద్ద స్వాధీనం చేసుకున్న వస్తువులు : రూ .1,90,000/- ఫోన్లు- 03

బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ ప్రజలు ఈ విదంగా రైస్ పుల్లింగ్ మిషన్, గుప్త నిధులు ఉన్నాయని మరియు దొంగ నోట్లు మార్పిడి చేస్తామని అనే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి మోసపోవద్దని మరియు అలాంటి వ్యక్తుల గురించి సమాచారం తెలిసినచో వెంటనే పోలీస్ వారికి సమచారం ఇవ్వగలరని కోరుచున్నాము.

## అన్నదానాన్ని ప్రారంభించిన ఎస్ ఈ శ్రీనివాసచారి ....

మొదటిరోజు అన్నదానానికి అధికంగా భక్తులు హాజరు...



**తల్లాడ ఏప్రిల్ 12, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్...**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తిరునాళ్ల సందర్భంగా జాతర కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం.నేడు ఖమ్మం జిల్లా విద్యుత్ సూపరెంట్ ఇంజనీర్ శ్రీనివాసచారి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతర కమిటీ మూడు రోజులపాటు ఇంత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం నిజంగా అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఎస్ ఈ శ్రీనివాసచారిని పూలమాలలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు,బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తుమ్మలపల్లి రమేష్,దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు,గోన వేలాద్రి,దుగ్గినేని సత్యనారాయణ,దిరిశాల వెంకటయ్య,ఏఈలు,లైన్ మెన్ లు,విద్యుత్ సబార్డినేట్స్,సంబంధిత ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రేషన్ కార్డు లబ్ధిదారులు ఇంట్లో సన్న బియ్యంతో భోజనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 12,**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్య ఆదేశాలు మేరకు దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతం అయిన దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామానికి చెందిన సన్న బియ్యం లబ్ధిదారుడు కంగళ నాగరాజు కుటుంబం తో కలిసి వారి ఇంటి వద్ద భోజనం చేసిన యూత్ కాంగ్రెస్ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు ఓ లబ్ధిదారుడు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషకరమని ప్రభుత్వాన్నికి కృతజ్ఞతలు తెలియజేసాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ మండల అసెంబ్లీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోష్కరమని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పథకం అమలులో లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి నటరాజ స్వామి, తెల్లం హరికృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, చింతిరేలా సుధీర్ కుమార్, టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా, భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శిరపు అప్పల రెడ్డి, టివి రావు, కంగాల వెంకటేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు, కారం నవీన్, డింగి సందీప్ రెడ్డి, కొల్లాపూడి వరుణ్,కంగళ లక్ష్మణ్ గడ్డం కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి జిల్లాల రీజినల్ మేనేజర్ గా ఎన్నికైన దాసరి శ్రీనివాస్ కు ఘన సన్మానం..

**తల్లాడ ఏప్రిల్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తెలంగాణ రాష్ట్రంలోని ఆంధ్రప్రభ దినపత్రికలో మూడు ఉమ్మడి జిల్లాల రీజినల్ మేనేజర్ గా ఎన్నికైన ఖమ్మంజిల్లా తల్లాడ సీనియర్ రిపోర్టర్ దాసరి శ్రీనివాస్ రావుకు తల్లాడ మీడియా ప్రతినిధులు శనివారం ఘన సన్మానం చేశారు. గత 20 ఏళు ్లగా ఒకే పత్రికలో నమ్మకంగా ఉంటూ సుదీర్ఘంగా సేవలందించినందుకు గాను ఆ పత్రిక యాజమాన్యం రీజినల్ మేనేజర్ గా నియమించింది. ఈ సందర్భంగా తల్లాడకు చెందిన దాసరి శ్రీనివాస్ ఎంపిక కావడం పట్ల తల్లాడ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మీడియా రంగంలో ఆయన చేసిన సేవలను పలువురు సీనియర్ జర్నలిస్టులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, ఎండి బహుదూర్, ఎండి ముస్తఫా, కే సురేందర్ రెడ్డి, గొడ్ల బాబురావు, ఇటికల చలపతి గౌడ్, ఇసనపల్లి శ్రీనివాస్, మోదుగు జయరాజు, పొన్నం శ్రీనివాస్, షేక్ మెహరాజ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గొల్లమందల నాగబాబు, బోనాసి శ్రీనివాసరావు, అద్దంకి సురేష్ మేడి ఇస్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతను మరింత పెంచింది.. దాసరి శ్రీనివాస్..

జర్నలిజంలో సుదీర్ఘ కాలం పని చేసిన తనకు ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందని రీజినల్ మేనేజర్ దాసరి శ్రీనివాసరావు అన్నారు. గత 20 ఏళ్లుగా మీడియా రంగంతో పాటు లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తాను మూడు ఉమ్మడి జిల్లాలకు



మేనేజర్ అయినప్పటికీ తల్లాడ పైనే అపారమైన గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. మీరు ఇచ్చిన స్ఫూర్తితో పత్రిక రంగంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా పనిచేస్తానని సందర్భంగా ఆయన అన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశ్వీరధించిన సండ్ర వెంకటవీరయ్య



**తల్లాడ ఏప్రిల్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలం పినపాక గ్రామంలో ముదిగొండ రాంబాబు, హైమవతి దంపతుల కుమార్తె సింధు వెడ్స్ శ్రీనివాస్ రావు వివాహ వేడుక శుభ కార్యంలో ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో పినపాక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వజ్రాల రామిరెడ్డి, తాల్లూరి నరసింహ, కంపాటి జమలయ్య, ఎక్కిరాల బాబు రావు, తెల్లపుట్ట నరసింహ, నాగేశ్వరావు, మల్లయ్య, వజ్రాల తిరుపతి రెడ్డి, సత్యం రెడ్డి, మరియు గ్రామ నాయకులు, యువత పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు దుగ్గిదేవర వెంకట్ లాల్..

**తల్లాడ ఏప్రిల్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన మేడి పెద్ద కృష్ణయ్య, కుమారి దంపతుల కుమారుడు బలరాంకు తిరువూరు మండలం వాముకుంట్లకు చెందిన శ్రీలక్ష్మితో వివాహం శనివారం తల్లాడ జిఎన్ఆర్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండలం ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా కల్లూరు మండల నాయకులు పెద్దబోయిన శ్రీను, రాజబోయిన శ్రీను, పగడాల లచ్చిరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి వి ఆర్, మేడి ఇస్రాయేలు, మాజీ వార్డు మెంబర్ లు వెంకటేశ్వర్లు, తేలూరి రఘు, ముస్లిం నాయకులు షేక్ .మస్తాన్, మెహరాజ్ తదితరులు ఉన్నారు.




CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం

ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఇప్పుడు తెలంగాణలో విస్తరించడమే టార్గెట్ గా పెట్టుకుంది. ప్రతి గ్రామంలో శాఖ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఇటీవలే బెంగళూరులో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధి సభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఏం చేయబోతున్నారు? ఎలా విస్తరణకు ప్లాన్ చేశారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. 1925 సెప్టెంబర్ 27న నాగ్ పూర్ లో ఏర్పాటైంది. ఈ సెప్టెంబర్ 27 వస్తే వందేళ్లు. అంటే శతాబ్ది ఉత్సవాలు ఓ రేంజ్ లో ఉండేలా ప్లాన్ ప్రిపేర్ చేసింది. అంతే కాదు.. విస్తరణ కూడా ఎవరూ ఊహించని వేగంతో చేయాలనుకుంటోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయబోతోంది. ఇప్పుడు రాబోయే విజయదశమి రోజున చరిత్ర తిరగరాయాలని ఆర్ఎస్ఎస్ అనుకుంటోంది. తమిళనాడు మొదలుకుని కశ్మీర్ దాకా పథసంచలన్, శోభాయాత్రలు, ఘోష్ ఇవన్నీ చేయబోతున్నారు. ఈ ఏడాది దసరా నుంచి 2026 దసరా మధ్యలో శతాబ్ది వేడుకల కోసం సంఘ్ వేసుకున్న ప్లాన్ ఓ రేంజ్‌లో ఉంది. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ చాలా సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా మొత్తం 51,570 స్థలాల్లో ఖీూా రోజువారీ శాఖలు 83,129 నడిచేదాకా వెళ్లాయి. నాలుగైదేళ్లుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరిగినట్లు సంఘ్ అంటోంది. గతేడాదితో పోల్చితే 10 వేలకు పైగా కొత్త శాఖలు ప్రారంభమయ్యాయన్నారు తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్. వీటితో పాటు 32,147 వీక్లీ శాఖలు, 12,091 నెలవారీ శాఖలు నడుస్తున్నాయని, మొత్తంగా అన్నీ కలిపి 1,27,367 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో 10 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ లెక్కన శాఖలకు ప్లాన్ చేస్తున్నారు. వీటితో పాటే స్లమ్స్‌లో సేవాబస్తీల పేరిట సంఘ్ విస్తరణ ప్రయత్నం చేసుకుంటున్నారు. అంటే హిందూ సొసైటీలో ఏ వర్గాన్ని కూడా పక్కన పెట్టకుండా అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతేడాది తెలంగాణలో విజయదశమి వేడుకల సందర్భంగా 161 ప్రదేశాలలో జరిగిన రూట్ మార్చ్‌లలో 50 వేల మందికి పైగా స్వయంసేవకులు పాల్గొన్నారు. ఇందులో 28 వేల మందికి పైగా స్వయం సేవక్స్ సంఘ యూనిఫామ్‌లో పాల్గొన్నారని తెలంగాణ ఆర్ఎస్ఎస్ శాఖ అంటోంది. ఈ సెప్టెంబర్ వస్తే ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతుంది. మరి ఈ వందేళ్లలో సంఘ్ ఏం చేసింది? నేడు దేశంలో 1 కోటి మందికి పైగా స్వయంసేవకులు ఉన్నారని చెబుతున్న సంఘ్ పెద్దలు ఎలాంటి ఫ్యూచర్ టార్గెట్స్ పెట్టుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న సామాజిక సమస్యలపై సంఘ్ ప్లాన్స్ ఎలా ఉన్నాయి? తమ అనుబంధ సంస్థలకు పొలిటికల్ ప్లాట్ ఫామ్ గా ఆరెస్సెస్ శాఖలు ఉపయోగపడుతున్నాయా రాజకీయ పార్టీలతో పోలిస్తే ఆర్ఎస్ఎస్ ప్రణాళిక భిన్నంగా ఉంటుంది. హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం అయినా సామాజిక అంశాలపై స్పందించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం సంఘ్ స్పెషాలిటీ. ఈ విషయంలో మరింత పదును పెట్టడం ద్వారా తెలంగాణ పల్లెల్లో జెండా ఎగరేయాలనేది ఆర్ఎస్ఎస్ తాజా ఆలోచన. కేవలం సంఘ్ భావజాల వ్యాప్తే కాదు.. ఇంకొన్ని లక్ష్యాలు కూడా ఇప్పటికే వారు పెట్టుకున్నారు. సామాజిక అంశాలైన ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, మొక్కల పెంపకం, జల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, కులాల మధ్య అంతరాల వల్ల హిందుత్వ భావజాలానికి ఇబ్బందిగా మారిందన్న ఉద్దేశంతో ఈ విషయంలో కూడా ఫోకస్ పెంచుతున్నారు. అంతే కాదు.. గ్రామ వికాస కార్యక్రమాల పేరుతో మద్యపానం తగ్గించడం, అక్షరాస్యత పెంపు, మహిళలను గౌరవించడం, వారికి ఆపద వస్తే రక్షణగా నిలబడడం, వలసల నివారణ, సేంద్రియ వ్యవసాయం, గోసంపద వృద్ధి, కుటుంబాల్లో మనస్పర్థలు తగ్గించేలా, వృద్ధులను ఆదరించేలా, పాశ్చాత్య సంస్కృతిపై ఆకర్షణ తగ్గించేలా చేయడం, సోషల్ మీడియా అనర్థాలపైనా కార్యక్రమాల నిర్వహణ ప్రధాన లక్ష్యంగా ఉంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 5 అంశాలపై యూత్ కు ట్రైనింగ్ ఇవ్వాలనుకుంటున్నారు. అందులో సామాజిక సామరస్యం, కుటుంబం, పూర్వీకులు కుల దేవత గురించి స్మరించుకోవడం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో మాట్లాడటం, భారతీయ సాంప్రదాయ దుస్తులు వేసుకోవడం, సంస్కృతిని కాపాడడం, ప్రజల బాధ్యతల గురించి తెలిపేలా శిక్షణ ఉండబోతోంది. సంఘ్ వందేళ్ల ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఖీూా ఆలోచనలు, భావాలను సమాజం వద్దకు తీసుకెళ్లేలా వచ్చే నవంబర్–డిసెంబర్–జనవరి నెలల్లో దేశంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లడానికి జన సంపర్క అభియాన్ కార్యక్రమం జరగబోతోంది. ఇందులో హిందూ సంస్థలకు భాగస్వామ్యం కల్పించి హిందుత్వాన్ని, ధర్మాన్ని సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామంటున్నారు సంఘ్ పెద్దలు. గతేడాది సర్ సంఘచాలక్ మోహన్ భగవత్.. సంఘ్ కార్యకలాపాల విస్తరణ, ఏకీకరణ కోసం 2 ఏళ్లు కేటాయించే కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ పిలుపుతో 2,453 మంది స్వయంసేవకులు తమ ఇళ్లు వదిలి పూర్తిస్థాయి సంఘ్ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. అటు సంఘ్ కార్యకలాపాల్లో చేరే యువకుల సంఖ్య పెరుగుతోంది. ప్రతి ఏడాది, లక్షలాది మంది యూత్, ముఖ్యంగా 14–25 ఏళ్ల మధ్య వయసున్న వారే సంఘ్ లో చేరుతున్నారంటున్నారు. ఆర్ఎస్ఎస్ అంటే సామాజిక సేవలో ముందుంటుందన్న అభిప్రాయం ఉంది. వరదలు వచ్చినా, భూకంపాలు వచ్చినా, కొండ చరియలు విరిగిపడ్డా.. సమస్య ఏదైనా విపత్తుల్లో సహాయాలు చేస్తూ స్వయం సేవకులు కనిపిస్తుంటారు. ఇలాంటి సేవా కార్యక్రమాల పట్ల యువతలో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. సమాజానికి సేవ అన్నది ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో ప్రధాన అంశం. ఇటీవల కుంభమేళలోనూ వచ్చిన వారికి కంటి పరీక్షలు చేయించడం, పర్యవరణ పరిరక్షణ కోసం ఏక్ థైలా ? ఏక్ థాలి ప్రచారం చేసింది సంఘ్. ప్లాస్టిక్ ప్లేట్లు, పాలిథిన్ బ్యాగుల వాడకం తగ్గించడానికి ప్రయత్నించింది. ఇవే కాదు.. సౌత్ నార్త్ విషయాలపైనా సంఘ్ రియాక్ట్ అయింది. ఇది రాజకీయంగా ప్రేరేపితమైన విషయమన్నది. అలాగే మాతృభాష విషయంలోనూ స్పష్టత ఇచ్చింది. మాతృ భాషను విద్యలోనే కాకుండా మన దైనందిన జీవితంలోని అన్ని అంశాలలో ఉపయోగించాలన్నది ఆర్ఎస్ఎస్ మాట. మాతృ భాషపై ఆర్ఎస్ఎస్ ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. బహుళ భాషలు నేర్చుకుంటే ఉపయోగమని, కెరీర్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ అని నేర్చుకుంటే తప్పులేదన్నది. సో సంఘ్ మ్యాటర్ ఖుల్లం ఖుల్లాగా ఉంది.

# ఈ పదీ అలవాటు చేసుకుంటే.. మీ బ్రెయిన్ పవర్ ఫుల్?!

**చిన్నపాటి వ్యాయామాల నుంచి చన్నీటి స్నానం దాకా ఎన్నో మార్గాలు**
**మెదడుకు పదును పెడుతూ ఉంటే మరింత పవర్**
**ఏమేం చేయాలన్న దానిపై ఆరోగ్య నిపుణులు చేస్తున్న సూచనలివీ..**



పొద్దున్న లేస్తే సవాలక్ష పనులు. ఒత్తిళ్లతో మెదడు మొద్దుబారిపోతుంటుంది. చురుగ్గా ఉండలేకపోతుంటాం. ఏకాగ్రత కుదరదు. కానీ ఈ సమస్యలను తప్పించి మెదడు చురుగ్గా, పవర్ ఫుల్ గా పనిచేసేందుకు పది రకాల అలవాట్లు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. వీటితో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా శక్తితోపాటు మొత్తంగా మెదడు శక్తిమంతం అవుతుందని వివరిస్తున్నారు. ఆ సూచనలు ఏమిటో చూద్దామా..

**శారీరక కదలికలు, వ్యాయామం**

వ్యాయామం, శారీరక కదలికలు శరీరంలో రక్త సరఫరా తగిన విధంగా ఉండేలా చూస్తాయి. ముఖ్యంగా మెదడుకు రక్త సరఫరా పెరిగి.. ఆక్సిజన్, పోషకాలు తగిన స్థాయిలో అందుతాయి. అందుకని మరీ కఠిన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని.. ఏరోబిక్ వ్యాయామాలు, నడక, జాగింగ్ వంటివి కూడా సరిపోతాయని నిపుణులు చెప్తున్నారు.

**మెదడుకు శక్తినిచ్చే ఆహారం**

యాంటీ ఆక్సిడెంట్లు, మంచి ఫ్యాట్స్, విటమిన్లు, మినరల్స్ ఉండే ఆహారం తీసుకుంటే.. మెదడుకు సంబంధించి సమస్యలు నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా కూరగాయలు, బెర్రీస్, చేపలు, డ్రైఫ్రూట్స్ వంటివి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.

**తగినంత మంచి నిద్ర**

మనం నిద్రపోయినప్పుడు మెదడు.. మన జ్ఞాపకాలు, కొత్తగా నేర్చుకున్న అంశాలను క్రమపద్ధతిలో స్టోర్ చేసుకుంటుంది. రోజువారీ ప్రక్రియల్లో ఉత్పత్తయ్యే విష పదార్థాలు, వ్యర్థాలను బయటికి పంపిస్తుంది. అలాగని ఎక్కువ సేపు నిద్రపోవడం కాదు. తగినంత సమయం, పూర్తి గాఢనిద్ర ఉండేలా జాగ్రత్త పడాలి.

**ధ్యానం చేయడం**

రోజూ కాసేపు ప్రశాంతంగా కూర్చుని ధ్యానం చేయడం వల్ల మెదడులోని గ్రేమేటర్ పెరుగుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనల్లో తేలింది. మనం కొత్త విషయాలు నేర్చుకోవడానికి, జ్ఞాపకశక్తికి, ఉద్వేగాలను నియంత్రించుకోవడానికి ఈ గ్రే మేటరే కీలకం.

**సోషల్ యాక్టివిటీస్..**

స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడపడం, హృదయపూర్వక సంబంధ బాంధవ్యాలను నెరపడం కూడా మెదడు చురుగ్గా, శక్తిమంతంగా ఉండటానికి తోడ్పడుతుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. ఈ అలవాటు వృద్ధాప్యంలో మతిమరపు రాకుండా కూడా చూస్తుందట.

**మెదడుకు మేత.. పజిల్స్..**

ఏదైనా చదువుతూ ఉండటం, పజిల్స్, కొత్త సబ్జెక్టులను నేర్చుకోవడం వంటివి మెదడు పనితీరును బాగా మెరుగుపరుస్తాయని అమెరికాకు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధనల్లో తేలింది. మెదడుకు ఎప్పుడూ పనిచెప్తుండటం వల్ల న్యూరోప్లాస్టిసిటీ అంటే మెదడు కణాలు యాక్టివ్ గా ఉండటాన్ని పెంచుతుందట.

**కొత్త భాష, కొత్త వాయిద్యం నేర్చుకోవడం..**

ఏదైనా కొత్త భాషను, కొత్త వాయిద్యాన్ని నేర్చుకోవడం వంటివి మెదడులోని వివిధ భాగాలను యాక్టివేట్ చేస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. శరీరంలోని చేతులు, కాళ్లు, చర్మం, కళ్లు వంటి అవయవాలను నియంత్రించే సామర్థ్యం మరింత పెరుగుతుందని.. వృద్ధాప్యంలో వచ్చే సమస్యలను ఇది దూరంగా ఉంచుతుందని వివరిస్తున్నారు.

**చేతి రాతను ప్రాక్టీస్ చేయడం**

మంచి చేతి రాతను ప్రాక్టీస్ చేయడం కూడా మెదడు పనితీరును, మోటార్ స్కిల్స్ ను పెంచుతుందట. ఇది భాష, ఆలోచనా శక్తి వంటి వాటిని మెరుగుపరుస్తుందట.

**కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం**

రోజూ కాసేపు చల్లటి నీటిలో స్నానం చేయడం వల్ల శరీరంలో వేగస్ నాడీ స్టిమ్యులేట్ అవుతుందట. నోరాడ్రినలిన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది యాంగ్జైటీని తగ్గించి.. మెదడు చురుగ్గా చేస్తుందట.

**పాజిటివ్ దృక్పథాన్ని పెంచుకోవడం**

నెగెటివ్ ఆలోచనలను దూరం పెట్టి.. పాజిటివ్ థింకింగ్ ను పెంచుకోవడం వల్ల శరీరంలో ఒత్తిడికి కారణమయ్యే హార్మోన్లు తగ్గిపోతాయట. మానసిక ఆరోగ్యం బాగుంటే మెదడు పనితీరు బాగుంటుందని.. జీవితకాలం పెరుగుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# ఇవి తిన్నా.. ఇవి తాగినా కూడా బరువు ఇట్టే తగ్గిపోతారు



'తక్కువ పని చేస్తూనే.. ఎక్కువ ఫలితం పొందాలి'.. చాలా మంది మైండ్స్ దీనికే అలవాటు పడ్డయ్. దీనికే స్మార్ట్ వర్క్ అని పేరు పెట్టి కొత్త కొత్త పద్ధతులు కనుగొంటున్నారు. ఇదే ఎక్సర్ సైజ్ కి, హెల్త్ కి కూడా వర్తిస్తుంది. 'అబ్బ వెయిట్ తగ్గాలంటే రోజూ గన్ని కిలోమీటర్లు ఉరకాల్నా? 'అని చాలా మంది గొణుక్కుంటారు. ఇలాంటి వాళ్ల కోసమే తక్కువ ఎఫర్ట్స్ తో బరువు తగ్గేలా, ఆరోగ్యంగా ఉండేలా కొత్త టిప్స్ కనుగొన్నరు కొంతమంది ఫిట్నెస్ నిపుణులు. 'తిన్న క్యాలరీల కంటే ఎక్కువ క్యాలరీలను ఖర్చు చెయ్యాలి'అని అందరికి తెలిసిన సూత్రాన్ని దీనికి అప్లై చేసినరు.

**రెండు పనులు ఒకేసారి**

యాక్టివ్ గా ఉండాలంటే ఎక్సర్ సైజ్ చెయ్యాలి. కానీ మీరు టీవీ చూస్తూ బిజీగా ఉంటారు. చెయ్యాలని తెలిసినా.. బద్ధకంతో చెయ్యలేరు. అందుకే
టీవీ చూస్తూనే కొన్ని పుషప్స్ చేయండి
బ్రష్ చేస్తున్నప్పుడు కొన్ని గుంజీలు తీయండి.
లంచ్, డిన్నర్ తర్వాత కనీసం ఓ ఇరవై నుంచి ముప్పై నిమిషాలు పాటలు వింటూ నడవండి.

**మంచి మసాల దినుసులు**

మన జీవక్రియకు తోడ్పడే లవంగం, దాల్చిన చెక్క, పసుపు, ఎర్ర మిరియాలు, అల్లం వంటి పదార్థాలు రోజూ మీ డైట్ లో ఉండే విధంగా చూసుకోండి.
లవంగం, దాల్చిన చెక్క రక్తంలో చక్కెరని తగ్గిస్తాయి.
అల్లం చర్మకాంతికి దోహదం చెయ్యటంతో పాటు ఆహారం సంపూర్ణంగా జీర్ణం కావడా నికి ఉపయోగపడుతుంది.
ఎర్ర మిరియాలు రక్త నాళాల పనితీరుని మెరుగుపరుస్తాయి.
పసుపు పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.

**చల్లని నీళ్లు తాగండి**

నీళ్ల రుచి ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటుంది. చల్లని నీళ్లు తాగటం వల్ల ఎలాంటి ఇబ్బంది లేని వారు చల్లని నీళ్లు తాగితే మంచిది. చల్లని నీళ్లు తాగటం వల్ల శరీరంలోని కొన్ని క్యాలరీలు ఖర్చవుతాయి. ఈ పని చెయ్యటం అంత కష్టమైనదేం కాదు. ఒక గ్లాసు చల్లని నీళ్లు తాగితే 10 నుంచి 15 క్యాలరీలు ఖర్చు వుతాయి. బరువు తగ్గటానికి చల్లని ఆహారం తీసుకోవడాన్ని ఐస్ డైట్ అని కూడా అంటారు. చల్లని ఆహారం తీసుకోవడం వల్ల శరీరం వేడె క్కడానికి కొన్ని క్యాలరీలను ఖర్చు చేస్తుంది.

**కొంచెం నడుస్తూ**

ఇది చాలా ఈజీ పని. లంచ్ తర్వాత కొద్దిసేపు అలా ఎండలో నడవండి. ఇలా రోజూ చెయ్యటం వల్ల రక్త నాళాల పనితీరు మెరుగవ్వడమే కాకుండా.. మీ శరీరంలో వస్తున్న మార్పుని తక్కువ సమయంలోనే గుర్తుపడతారు.

**కళ్లని మోసం చెయ్యండి**

తక్కువ పదార్థాలు ఎక్కువ సేపు తినడం వల్ల మీరు ఈజీగా బరువు తగ్గుతారు. ఇది మీ కళ్లని.. పొట్టని మోసం చెయ్యటం ద్వారానే .. సాధ్యమవుతుంది. మీ పదార్థాలను చిన్న చిన్న పీసులుగా కట్ చేసుకోండి. వాటిని చిన్న ప్లేట్ల లో పెట్టుకుని తినండి.

**వీటిని మర్చిపోండి**

కొన్ని ఆహార పదార్థాలను విడిచిపెడితేనే మీ శరీ రానికి పట్టిన ఫ్యాటీ వదులుతుంది. ఇందుకు మీరు కొన్ని పదార్థాలను శాశ్వతంగా మర్చిపోతే మంచిది. 'ఒక్క సారి ఊహించుకోండి... మీరు చాక్లెట్ ని తినడం మానెయ్యగలరా?", చాక్లెట్ ను తొందరగా మర్చిపోవడం కష్టమే. అందుకే కొంచెం కొంచెం తినడం తగ్గిస్తూ వెళ్లండి. అలాగే స్వీట్స్ ని కూడా. శరీరానికి రోజుకు 500 క్యాలరీలు అవసరం. దీంతో పాటు వారానికి ఒక రోజు జీర్ణాశయానికి ప్లేట్ రెస్ట్ కావాలని న్యూట్రి షన్స్ అంటున్నారు. దీనికి తగ్గట్టుగా డైట్ ని ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

**తక్కువ క్యాలరీలు**

యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. భోజనానికి 15 నిమిషాల ముందు యాపిల్స్ తినడం వల్ల తక్కువ తింటారు. దీని వల్ల రోజు మొత్తంలో మీరు తీసుకునే ఆహారంలో దాదాపు 200 క్యాలరీల వరకు తగ్గుతాయి.



స్రవంతి చొక్కరపు సొగసైన నీలం మరియు పసుపు గౌను

# నెం.1 పొజిషన్ లో ఉండటం అంత ఈజీ కాదు



చాంద్ సా రోషన్ చెహ్రా మూవీతో నటిగా అడుగుపెట్టిన తమన్నా అప్పుడే సినీ ఇండస్ట్రీలో 20 ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం తమన్నా తెలుగులో ఓదెల2 సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఏప్రిల్ 17న రిలీజ్ కానుంది. ఓదెల రైల్వే స్టేషన్ కు సీక్వెల్ గా తెరకెక్కిన ఈ సినిమాకు అశోక్ తేజ దర్శకత్వం వహించగా సంపతి నంది కథ అందించారు.ఓదెల2 రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్ లో పాల్గొంటున్న తమన్నా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. నటనను తానెప్పుడూ జాబ్ గా చూడలేదని, తాను చేస్తున్న ప్రతీ పనినీ ఎంజాయ్ చేస్తూ చేశానని, అందుకే ఎప్పుడూ ఏ సినిమా విషయంలో తన నటన కష్టంగా అనిపించలేదని తమన్నా తెలిపింది.టెన్త్ క్లాస్ లోనే సినిమాల్లోకి వచ్చిన తమన్నాకు స్టడీస్ లో టీచర్లు ఎంతో హెల్ప్ చేసేవారట. ఒక్కోసారి ఆమె అసైన్‌మెంట్స్ కూడా టీచర్లే రాసేవారని చెప్తోన్న తమన్నా, రియల్ లైఫ్ లో తాను కాలేజ్ కు వెళ్లలేదని, కానీ రీల్ లైఫ్ లో కాలేజ్ స్టూడెంట్ గా చాలానే సినిమాలు చేశానని, ఇండస్ట్రీలోకి వచ్చి అప్పుడే 20 ఏళ్లు అవుతుందంటే నమ్మబుద్ధి కావడం లేదని, కెరీర్ మొదలుపెట్టిన కొత్తల్లో ఇన్ని ఏళ్లు ఇండస్ట్రీలో ఉంటాననుకోలేదని తమన్నా అంటోంది.ఈ సందర్భంగా తమన్నా తన 21వ సంవత్సరంలో జరిగిన ఓ సంఘటనను గుర్తు చేసుకుంది. తన బర్త్ డే సందర్భంగా ఒక రోజు షూటింగ్ నుంచి బ్రేక్ తీసుకుని ఇంట్లో ఉన్నానని, అప్పుడు న్యూస్ పేపర్లో తనపై ఓ న్యూస్ ఆర్టికల్ వచ్చిందని, అందులో తనను తమిళంలో నెం.1 నటి అని రాశారని చెప్పుకొచ్చింది. అయితే ఆ వార్త చదవగానే తాను కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్తోన్న తమన్నా, అంత త్వరగా ఆ స్థానానికి వెళ్తాననుకోలేదని అందుకే అది చూడగానే ఏడ్చానని తెలిపింది. అయితే నెం.1 ప్లేస్ లో ఉండటం అంత ఈజీ కాదని తెలుసుకున్న అమ్మడు దాన్ని ఒక బాధ్యతగా తీసుకుని మంచి సినిమాలు చేసి ఆడియన్స్ ను అలరించాలనుకున్నట్టు చెప్పింది.



# నేచురల్ స్టార్ కి భన్సాలీ ఆఫరా?

నేచురల్ స్టార్ నానికి భన్సాలీ ఛాన్స్ ఇచ్చాడా? నాని సైతం ఆఫర్ పట్ల పాజిటివ్ గా ఉన్నాడా? అంటే అవుననే ప్రచారం బాలీవుడ్ మీడియాలో మొదలైంది. వివరాల్లోకి వెళ్తే ప్రస్తుతం రణబీర్ కపూర్ హీరోగా సంజయ్ లీలా భన్సాలీ %-%లవ్ అండ్ వార్%-% చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా అలియాభట్ నటిస్తోంది. పెళ్లైన తర్వాత ఇద్దరు కలిసి నటిస్తోన్న మరో క్లాసిక్ లవ్ స్టోరీ ఇది.

బన్సాలీ మరోసారి అద్భుతమైన ప్రేమ కథనే వెండి తెరపై ఆవిష్కరిస్తున్నాడనే ప్రచారం పీక్స్ లో జరుగుతోంది. ప్రేమికుల హృదయాల్ని పిండేసే సన్నివేశాలు ఎన్నో ఉండబోతున్నాయని...కొన్ని సన్నివేశాలు వాస్తవ జీవితంలో చోటు చేసుకున్న వాటినే తీసుకుంటున్నట్లు కూడా ప్రచారంలో ఉంది. తాజాగా ఇదే సినిమాలో నేచురల్ స్టార్ నానిని కూడా భాగం చేయాలని బన్సాలీ ప్లాన్ చేస్తున్నాడు.ఓ కీలక పాత్ర కోసం రంగంలోకి దింపాలని ట్రై చేస్తున్నాడుట. సినిమాలో నానికి హీరోయిన్ కూడా ఉంటుం దిట. కథలో భాగంగా ఇద్దరూ భార్య భర్తల పాత్రలు పోషిస్తున్నారుట. ఈ జోడికి కూడా ఫ్లాష్ బ్యాక్ లో ఓ స్ట్రాంగ్ లవ్ స్టోరీ ఉంటుందట. ఈ పాత్రలకు బాలీవుడ్ హీరో, హీరోయిన్లు కంటే సౌత్ వాళ్లు అయితే పక్కాగా అడెప్ట్ చేసుకుంటారనే ఆలోచనలో భాగంగా నాని పేరు తెరపైకి వచ్చింది. అలాగే హీరోయిన్ గా కూడా సౌత్ భామనే తీసుకోవాలనుకుంటున్నారుట.తొలుత ఈ పాత్ర కోసం బన్సాలీ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని అనుకున్నాడుట. కానీ బన్నీ పాన్ ఇండియా మాస్ క్రేజ్ నేపథ్యంలో ఆయన ఒప్పుకుంటాడా? లేదా? అన్న సందిగ్ధంలో భాగంగా నానినే అప్రోచ్ అవుతున్నట్లు తెలిసింది. మరి నాని ఈ ఛాన్స్ తీసుకుంటాడా? లేదా? అన్నది చూడాలి.



రలతో పాయల్ ప్రేమ వ్యవహారం